
రిపబ్లిక్ ప్రొడక్షన్స్
పెళ్లి సందడి
నిర్మాత
సీతారామ్
దర్శకుడు
యోగానంద్
చమ్రియా రిలీజ్.

# నటీ నటులు

—★—

నాగేశ్వరరావు - అంజలీదేవి

చలం - సరోజాదేవి

సి. యస్. ఆర్., గుమ్మడి, రమణారెడ్డి,
డా॥ శివరామకృష్ణయ్య, పేకేటి, సురభి బాలసరస్వతి,
హేమలత, రమాదేవి, లక్ష్మి, వేళంగి, రామకోటి.

★

గెస్టు ఆర్టిస్టులు:

ఆర్. నాగేశ్వరరావు, కాంతారావు, చదలవాడ
సంపత్, కుటుంబరావు, నల్లరామ్మూర్తి & రాజనాల.

# ★ పెళ్ళిసందడి ★

## కథా సంగ్రహము

బర్మాలో యుద్ధకాలంలో పనిచేసి రిటైరయి విమలాపురంలో వుంటున్న కెప్టెన్ కోటా ఆయన తమ్ముడు ధన్ చాలామంచి వాళ్లు—కాని తరహాలు మాత్రం కొంచెం స్క్రూలూజ్‌గా కన్పిస్తాయి - కోటాకు యిద్దరు కూతుళ్లు - అనూరాధ ప్రియంవద - బాగా పాడుతారు, చక్కగా నాట్యం చేస్తారు,

ఊళ్లో లైబ్రరీ కట్టడానికి చందాకోసం ఒక రోజు పెద్ద మనుషులు వస్తారు — చేతి డబ్బు వదలకుండా సత్కార్యం జర గాలని కోటా, ధన్‌లు ఒక ప్లాన్ వేస్తారు — అమ్మాయిలచేత డ్యాన్సు ప్రోగ్రాం యిప్పించి వచ్చే డబ్బు నిధికి జమకట్టుకో మంటారు — అయితే ఒక షరతు - అమ్మాయిలకు పెళ్లీడు— సమ్మంధాలు వెతికే రోజులు పబ్లిక్ ప్రోగ్రాం యిస్తే వచ్చే సమ్మంధాలు వెనక్కు పోవచ్చు గనుక మారుపేర్లతో పట్టణంలో ప్రోగ్రాం ఏర్పాటు చెయ్యమంటారు, బర్మా నర్తకిలు, అంగ్లో సింగ్లాలచే భారతీయ నృత్యములు అని పత్రికల్లో వేయిస్తారు.

పట్నంలో రావుబహద్దర్ గంగాధరంగారి కుమారరత్నం. గుర్నాధంకు కుదురులేదు - నాటకాలు, సినిమాల పిచ్చితో ఏ సమ్మంధం వచ్చినా వంకలుపెట్టి తిప్పేస్తూ వుంటాడు - తల్లీ తండ్రీ గోల— రిటైర్డు సుబేదారు ఆంజనేయులు రావుబహద్దర్ గారికి మిత్రుడు - ఆయనసొద అయనది -ఒక్కరైతేకూతురు ఉమ డబ్బులేక సమ్మంధాలు కుదరక బి. ఏ. చదివించి వుద్యో గంలో పెట్టాడు రోజువస్తే అదే అవుతుందంటాడు కళ్యాణం.

ఉమకు వుద్యోగం "పి డు గు" వారపత్రికలో - అదే పత్రికకు ఉపసంపాదకుడు వాసు - వీళ్ళిద్దరూ స్నేహితులు గుర్నాథానికి - ఏ చిక్కువచ్చినా వాళ్లే విడదియ్యాలి - బర్మా నాట్యం చూడడానికి రమ్మంటాడు వాళ్ళని - కాని పనివుండి రారు - అతను డాన్సుచూచి అమాంతం చిన్నమ్మాయిని ప్రేమించి ఆంగ్లా సింగ్లా అని వెంటపడి "టీ"కి రమ్మని బతిమాలుతాడు - తప్పించుకునేందుకు, అతనినే ఎల్లుండి ఏకాదశి ఉదయం హోలువద్దకు టీకి రమ్మనిచెప్పి చల్లగా ఆరాత్రే విమలాపురం జారుకుంటారు.

పాతకాలపు పెళ్లిళ్ళ పేరయ్యను మరపించే నవీనపెళ్లిళ్ల కంపెనీ ప్రొఫెసర్ రొయ్యి రావుబహద్దర్ గార్కి ఎన్నో సమ్మంధాలు చెప్తాడు. - అందులో విమలాపురం కోటాగారి పిల్లల సమ్మంధం నచ్చి రావుబహద్దర్ గారు అబ్బాయిని వెళ్ళి రమ్మంటాడు - సింగ్లాతో టీ తాగడం పడదేమో వెడితేనని (పాపం విమలాపురంలో చూడాల్సింది సింగ్లా అని తెలియదుగా) తన బదులు వాసును వెళ్ళిరమ్మని బతిమాలుతాడు - స్టేషన్లో రావుబహద్దర్ గార్కి టోకరా యిచ్చి వాసూ విమలాపురం వెడతాడు. గుర్నాధం అతని గదిలో మకాం వేస్తాడు — వాసూకి బాగా గౌరవం జరుగుతుంది. రెండు రోజుల్లో వద్దామనుకున్న వాసు పెద్దపిల్ల అనూరాధను పెద్ద గండంలోనుంచి తప్పించి ఆమె ప్రేమలో పడ్తాడు-

గుర్నాథానికి మాత్రం చెడ్డరోజులు - హోలుకి టీకి వెడితే సింగ్లా ఆనాడే వెళ్ళిపోయిందన్నాడు మానేజరు - అడ్రసుకూడా తెలియదన్నాడు. ఇంటికి వెల్దామంటే వాసూ

రాలేదాయె. ఉమ ఆఫీసుకు వెడుతూ గుర్నాథాన్ని వాసూ గదిలో చూచి రహస్యం తెలుసుకుని తమ్ముడులాంటి అతనికి సాయంచేయ ప్రయత్నిస్తుంది - వాసూకు ఆఫీసునుంచి టెలిగ్రాం యిప్పిస్తుంది. వెంటనే రాకపోతే వుద్యోగం పోతుందని అదిచూచి కోటా వాళ్లూ విస్తుపోతే వుద్యోగం పురుషలక్షణమని, "వాసు" అనేది పత్రికలో తన మారుపేరనీ అంటాడు. వెళ్ళవ బోతూ వుద్యోగమేమిటని ధన్ కాస్తా రాజీనామా టెలిగ్రాం కొట్టించేస్తాడు.

రావుబహద్దర్ గారి ఆశ్చర్యానికి మితంలేదు — కోటా వుత్తరం రాశాడు. అబ్బాయికి యిద్దరమ్మాయిలూ నచ్చారని, వచ్చి ఒకర్ని ఖాయం చేసుకోమనీ— వెంటనే ఆయన్ని విమలాపురం ప్రయాణం కట్టించి ఒక టెలిగ్రాం యిచ్చేశారు సుబేదార్ ఆంజ నేయులు -. ఉమకి యీ సంగతి తెలిసి, ఎలాగూ యీ టెలిగ్రాం చూచి వాసూ వచ్చేస్తాడు. గనుక గుర్నాథాన్ని ఇంటికి వెళ్ళ మంటుంది - అక్కడ వాసూ గుర్నాథం నాన్న వస్తున్నాడని తెలుసుకుని ఎవరూ చూడకుండా తప్పించుకుపోవాలని గొట్టం పట్టుకుని మేడమీదనుంచి జారిపోతూవుంటే పెద్దమ్మాయిచూచి నిలిపేస్తుంది - అతని కాలు మేకు గీసుకుని రక్తమయమైతే కట్టుకట్టుంది. ఇంతలో కోటా, ధన్ వస్తారు. అల్మారాలో దాక్కుంటాడు. అనూ ఆయోమయంలో ఏమీ ఎరగనట్టు నటిస్తుంది. రావుబహద్దర్ గారు వచ్చి అమ్మాయిలను చూచి మెచ్చుకుంటాడు. అబ్బాయి వెళ్లిపోయాడని తెలుసుకుని ఇంటికి వెళ్ళి సంప్రదించి సమ్మంధం ఖాయం చేసుకుంటానంటాడు. ఆయన అటు వెళ్లగానే వాసూ ప్రత్యక్షం - అతని కాలునయ మయేదాకా ఇల్లు కదలడానికి వీల్లేదంటారు. ఇంటికి వచ్చి

గుర్నాథాన్ని నీకేఅమ్మాయి నచ్చిందిరా అంటే ఎవరూ నచ్చలేదంటాడు. ఇంతలో గుర్నాథం విమలాపురంలోనే వున్నాడని వుత్తరం వస్తుంది. మంచి సమ్మంధం చెయిజారి పోవడం ఇష్టంలేక ఈనాటకం తేల్చుకోవాలని రావుబహద్దర్ గారు బయలుదేరుతారు.

అనూరాధ అసలు కోటాగారి అమ్మాయికాదు. తండ్రి తాగుబోతు వీరయ్య – ఈ రహస్యం ఎవరికీ తెలియదు – డబ్బు అవసరమైనప్పుడు రహస్యం చెప్పేస్తానని కోటా దగ్గర డబ్బు దోస్తాడు. ఇప్పుడు మళ్లీ వచ్చిపడ్డాడు. ఇంకోచిక్కు – వాసూ అసలు ఒక జమీందారుగారి అబ్బాయి. ఆనువాయితీ ప్రకారం ఒక సంవత్సరం స్వయంసంపాదనపై జీవించాలని ఉద్యోగంలో చేరాడు. అతనిజాడ తెలియక తండ్రి పత్రికలో తప్పిపోయాడని ప్రకటిస్తాడు.

చివరికి ఏమవుతుంది? కవ్వించి నవ్వించడమేకాకుండా హృదయాలనుకదలించే సన్నివేశాలుగల "పెళ్ళిసందడి"నిసందడిగా మీ కుటుంబాలతో వచ్చి వెండితెరపై చూచి ఆనందించండి...!

# * పాటలు *

పాట నెం. 1 అనూరాధ - ప్రియంవద



అనూ : నల్లనివాడే చల్లనివాడే పిల్లనగ్రోవి గోపాలుడే
రేపల్లెకు వెలుగే గోపాలుడే
ప్రియ: చల్లలనమ్మే పిల్లలనాపే అల్లరిపిల్లకి గోపాలుడే
కడుపల్లచల్లదనాల గోపాలుడే
అనూ : గోవర్ధనగిరి గోటనునిలిపీ గోవుల కాచినవాడే
కాళీయ నాగును కాలనురాచీ కాచిన మగసిరివా
ప్రియ: జలకములాడే గోపీజనులా వలువలు దోచినవా
ఒంటరి పడుచుల పైటలులాకే తులిపేతుంటరివాడే
అనూ;బృందావనినీఆనందముతోమైమరపించినగోవిందుడే
మైమరపించిన గోవిందుడే
ప్రియ : చల్లలనమ్మే॥
అనూ;సాకీ-మోహన మురళీ గానముతో
హాయిని గొలిపే వాడే
ప్రియ;సాకీ-అందెలచిందుల సందడితో
మదితొందర పరిచేవాడే
చిన్నగచేరీ పాలూపెరుగూ వెన్నలు దోచేవాడే
వన్నెలుచేసీ కన్నెల వలపూ మిన్నగ దోచేవాడే
అనూ : మాయా పూతన మాయా కంసుని హతమార్చిన మొనగాడే
మధురానగరికి మాతామహునీ రాజును చేసినవాడే
అనూ } అందరివాడే సుందరుడే మన నందకిశోరుడు గోవిందుడే
ప్రియ } మన నందకిశోరుడు గోవిందుడే ॥నల్లనివాడే చల్లనివాడే॥

పాట నెం. 2 అనూరాధ - ప్రియంవద



సమయమిది డాయరా, సరసుడా
సమయమిది డాయరా
తమిగొని జతగొని సరసాల తేలతగు
సమయమిది డాయరా
విరులు పూచెరా వెన్నెల కాచేరా
మారునీ గెలిచి కూరిమీ కలిసి
పరవశమున మెలగావేతా ॥స॥
తాళలేనురా జాలమిదేలరా
జాలినీ చూపి బాలనూ కరుణ
ఏలర కౌగిలిలో రారా ॥స॥

పాట నెం. 3   అనూరాధ — ప్రియంవద (పల్లీయులు)



ఆమె: రావోయి సక్కనోడా, నాతోడ
రావోయి సక్కనోడా
అతను: వచ్చానె సిన్నదానా, నాదానా
వచ్చానే సిన్నదానా
ఆమె : పల్లనీ ఎన్నెలలోన సన్నాని అలలపైన
సక్కనీ పడవనెక్కి సరదాగా పాడుకుంటూ ॥రావోయి
అతను ; సిలిపిసూపులు సూత్తు సెంతాని నీవుంటె
సెంగునా నట్టేటదూకి సేవలన్ని పట్టుకురానా
ఆమె : రావోయి సక్కనోడా నానోడ
రావోయి సక్కనోడా
అతను ; పోదామె సిన్నదానా, నాదా
పోదామె సిన్నదానా

అనూరాధ-ప్రియంవద (బర్మా సోదరీమణులు అంగ్లా, సింగ్లా)




హైలేలో నా రాజా
రావోయి నీది కన్నెరోజా ॥హైలేలో॥
సరసము కోరే తరుణి యిదీ
సరసన జేరే తరుణమిదీ
కన్నుచెదిరే వన్నెనాదీ
వలపుగొలుపు వయసు చెలియిదీ ॥హైలేలో॥
మిలమిల మెరిసే మెయితళుకూ
కలవరపరిచే కను బెళుకూ
మనసు నీది మమత నీది
మరులుగొలుపు వయసు చెలియిదీ ॥హైలేలో॥

పాట నెం. 5   అనూరాధ

అప్పటికీ ఇప్పటికీ ఎంతో తేడా
అది తెలిసి మసలుకో బస్తీచిన్నోడా ॥అ॥
బాలవయసు పెళ్ళిళ్ళా బాధలు పోయాయోయ్
ప్రేమించీ పెళ్ళాడే రోజులు ఇవోయీ ॥అ॥
చెప్పినట్టు పడివుండే కాలం పోయిందోయ్
తిప్పలు పెట్టారా తప్పవోయ్ విడాకులూ ॥అ॥
ఒకరిమీద ఇంకొకరు అదుపులు మానేసి
కలిసి మెలిసి సాగించే సంసారం స్వర్గమోయ్ ॥అ॥

పాట నెం. 6 వాసు

చూపుల తీపితో కొసరుచున్ దరిజేరి మనోజ్ఞగీతికా
లాపన సేయుకూర్మి జవరాలొకవైపు మరొక్కవైపునన్
ఈపసి కమ్మతెమ్మెరలు ఈపువుతోటలో శోభలున్నచో
రేపటి ఆశ నిన్న వెతలేటికి నేటి సుఖాల తేలుమా



పాట నెం. 7 వాసు-అనూరాధ

వాసు : రావే ప్రేమలతా నీవే నా కవితా
కిన్నెర మీటుల కిలకిలవే పలు
వన్నెల మెరపుల మిలమిలవే
అనూ : ఓహో కవిరాజా లేదే నెలరాజా
ఎందులకోయీ పరవశమూ నీ
కెందులకోయీ కలవరమూ
వాసు ; పూవులలో నును తీవెలలో ఏ
తావున నీవే వనరాణీ
అనూ ; అందవతీ కనిపించినచో కవు
లందరి చందమిదేలే ॥ఓహో॥
వాసు : పరువులిడే సెలయేరువలే నిను
జేరగ కోరును నా మనసూ
అనూ : ఊహలతో పులకించకుమా నవ
మోహన ఈ చెలిమదినీ
వాసు : రావే ప్రేమలతా నీవే నాకవితా
అనూ : ముచ్చటగా మనముండినచో మన-మచ్చికకూ జగమేమనునో
వాసు : లోకముతో మనకేమి పనీ మన-సేకమయీ మనముంటే
అనూ ; నేనే నీ కవితా
వాసు : రావే ప్రేమలతా



పాట నెం. 8 వాసు, అనూరాధ, ప్రియంవద

జాలీ బొంబై లే మామా ఓ మామా
జాలీ బొంబై లే మామా ఓ మామ
మన పెళ్ళివూసంటె సయ్యంది మా యమ్మ
మురిసే మాఅయ్య ।జాలీ।
ఈడంట ఎలుతుంటే ఈలేసే మామ
సెరుపూ కెలుతుంటేను సెంగూలాగే మామ
ఎక్కడున్న ఎన్నడైన నేనూ నీదాన
ఎదలోన నీసోకె ఎలిగేను మామ



ఒకటి రెండు మూడు నాలుగైదు ఆరు ఏడు ఎనిమిది
లెక్కపెట్టేకలికి నీపక్కనే వుంటానుమామ ॥జా॥ [నేద్దాం
వంటా నేలాదారివలుకాడుకుదాం పైరూ లిలోనవయనాలుని
పల్లానిఎన్నెల్లోన కసాలు నేసినన్నాజాజి పొదలమజిలీలుయే
సుళ్ళుతిరిగి గళ్ళుకదలి వూళ్ళుదాటి యేళ్ళుదాటి
ఏకధాటి ఎగురుకుంటూ ఏలిపోదాం మామ • ।జాలి।

పాట నెం. 9 వాసు-అనూరాధ

వాసు ; చమక్ చమక్ తారా ఝణక్ ఝణ సితారా
అనూ : చమక్ చమక్ తారా-ఝణక్ఝణ సితారా-ఈ తారను విడిచి పోతావా
వాసు : చమక్ చమక్ తారా-ఝణక్ఝణ సితారా-నాతారను విడిచిపోతానా
అనూ : కలలామైకములో కనుమూసి నేనుంటే
నెలవూ గైకొనకుండ తరలీ పోతారా చ॥
వాసు : కాలికి బందాలై నీ అందచందాలూ-కలకాలం నన్నూ నీ ఖైదీచేసేనే చ॥
అనూ ; ఈ రాగాలు సరాగాలు యేనాటికీ - ఇలా సాగిపోయేన మున్ముందటికే
వాసు ; ఏచోట నున్నా యేనాటికైనా-నా చెలివి నీవె అనూ ఔనౌననూ

పాట నెం. 10 ప్రియంవధ-గుర్నాధం

ప్రియ: బైరో బైరో పెళ్ళికొడకా
గురు: ఆల్రైరో రైరో నా పెండ్లికూతురా
ప్రియ: బైరో బైరో పెండ్లికొడుకా
గురు: అదనిసు తెలియక అల్లాడిపోతి అందాలపూబంతి
ప్రియ: ఓహో !
గురు: నిన్నూచూచినాదినంమొదలునేమజ్నూనైపోతినే-హాయ్మజ్నూనైపోతినే
ప్రియ: హా-బైరో బైరో పెండ్లికొడుకా అయ్యోపాపం
నీరు కాదా!



గురు: ఆహా
ప్రియ: వెళ్ళి వెదకు నీచెలీలైలను ఎడారీదారులా
గురు హాయ్-ఎడారీదారులా
ప్రియ: హా-బైరో బైరో పెండ్లికొడుకా
గురు: లైలా ! లైలా! నువ్వేనా నాలైలా
ప్రియ: హా
గురు; వలచినన్ను దయతలచకున్న నాతలకోసుకుంటా
ప్రియ; హా-తలతీసుకొనువనే లేమురానిన్నే చేసుకుంటా
గురు: హా-బైరో బైరో పెండ్లికూతురా
ప్రియ: అల్ రైరో రైరో పెళ్ళికొడుకా

## నిర్మాణ బృందం

కథ :

| | |
|---|---|
| తొలి ఊహ : | సముద్రాల జూనియర్ |
| తెరపై మార్పులు<br>కూర్పులు<br>మాటలు | సముద్రాల JR.<br>యోగానంద్<br>సీతారామ్ |
| పాటలు : | సముద్రాల |
| సంగీతం : | ఘంటసాల |
| గాయకులు : | ఘంటసాల, లీల, జిక్కి,<br>ఆర్. బాలసరస్వతీదేవి,<br>రాణి & రాఘవులు |
| ఛాయ : | జాగీర్దార్ |
| కళ : | ఘోడ్ గాంకర్ |
| కూర్పు : | కందస్వామి |
| నిర్వహణ : | ఈశ్వర్ |

నిర్మాత :
**సీతారామ్**

సినేరియో & దర్శకత్వం :
**యోగానంద్**

స్టూడియోలు
విజయ & వాహిని-ఫిలిమ్ సెంటర్
ఏ. వి. యం—ప్యారమౌంటు

# ఉత్తమ చిత్రాలకు ఇది ఒక
# కొత్త గుర్తు

వెల: 0-09




మా రాబోవు చిత్రాలు:

# గోనగన్నారెడ్డి ✧ హరిజన్